యువత సాధికారత దిశగా సాగాలి

మిసెస్ ఇండియా విజేత డాక్టర్ ప్రీతి

సమావేశంలో పాల్గొన్న మిసెస్ ఇండియా ప్రీతి అడుసుమల్లి

కొండాపూర్, ఏప్రిల్ 7: యువత సాధికారత లక్ష్యంగా ముందుకు సాగాలని కార్పొరేట్ క్వీన్ మిసెస్ ఇండియా – 2024, క్లాసిక్ మిసెస్ ఇండియా – 2024 క్రౌన్ విన్నర్ డాక్టర్ ప్రీతి అడుసుమిల్లి అన్నారు. మాదాపూర్‌లోని కావూ రిహిల్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహిళల అభివృద్ధికి, సమాజానికి తన వంతుగా కృషి చేసేందుకు ఎల్లప్పుడు ముందుంటానన్నారు. టైర్ –2, టైర్–3 పట్టణాలకు చెందిన యువతకు మేకోవర్, గ్రూ మింగ్ వృత్తిలో నైపుణ్యాలను అందించేందుకు కొత్తగా అకాడమీని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రారంభానికి సిద్ధం.. అంతలోనే అగ్నిప్రమాదం

బండ్లగూడ, ఏప్రిల్ 7: వారంలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సూపర్ మార్కెట్‌లో మంటలంటుకొని ఆస్తినష్టం జరిగింది. ఈ సంఘటన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చోటు చేసుకుంది. జిల్లా అసిస్టెంట్ ఫైర్ అధికారి గిరిధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన రహదారి వెంట ఉన్న రత్నదీప్ సెలక్ట్ సూపర్ మార్కెట్ నూతనంగా ఏర్పాటు కోసం రూపుదిద్దుకుంటుంది. ఆదివారం ఉదయం ఆ సూపర్ మార్కెట్లో ఒక్కసారిగా దట్టమైన పొగలు అలుముకుని మంటలు అంటుకున్నాయి. స్థానికుల సమాచారంతో ఫైర్‌స్టేషన్ సిబ్బంది అక్కడికి చేరుకుని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదని ఆయన తెలిపారు. షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం జరిగి ఉండవచ్చని తెలిపారు.

సునీతా మహేందర్‌రెడ్డి ప్రచారం

దుండిగల్, ఏప్రిల్ 7: మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని స్ప్రింగ్ విల్లే కాలనీతో పాటు 14వ వార్డులో పర్యటించారు.

చేవెళ్లలో గులాబీ జెండా ఎగరడం ఖాయం: ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, ఏప్రిల్ 7: చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. పార్టీ శ్రేణుల కృషి, ప్రజల ఆదరాభిమానాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్షని పేర్కొన్నారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు మద్దతుగా కూకట్‌పల్లి, వివేకానందనగర్ డివిజన్ల పార్టీ శ్రేణులతో ఆదివారం ఎమ్మెల్యే నివాసం వద్ద ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అభ్యర్థి కాసానితో పాటు కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మాధవరం రోజాదేవి, నార్నె శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ రంగారావులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ నుండచి గెలుపొంది తమ స్వార్థం కోసం ఇతర పార్టీలకు వెళ్లి అభ్యర్థులుగా నిలబడ్డ వారికి బీఆర్ఎస్ చేతిలో ఓటమి తప్పదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తల కృషి అమోఘమని, ఎంపీ ఎన్నికలలోనూ అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని, కాసానికి అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. తొలి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం విశేష అభివృద్ధికి నోచుకున్నదని, ప్రతి గడపకు ఈ అంశాలను తీసుకెళ్లి ప్రజల మద్దతును కూడగట్టాలని కోరారు. నియోజకవర్గంలో పార్టీ శ్రేణులకు కంటికి రెప్పలా కాపాడుకుంటానని, వారికి అండగా నిలుస్తానని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్‌ల పార్టీ శ్రేణులు, నాయకులు, పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, చిత్రంలో తదితరులు

రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు తథ్యం

■ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

అల్లాపూర్, ఏప్రిల్ 7: మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు ఖాయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధి చంద్ర గార్డెన్స్‌లో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మణ్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సబీహా బేగంతో ఆదివారం కలిసి కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పదేండ్లుగా తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి పర్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. కేటీఆర్, కేసీఆర్ సహకారంతో కూకట్‌పల్లిలో రూ.కోట్ల నిధులు వెచ్చించి ఫ్లైఓవర్లు, అండర్ పాస్లు, చెరువులు, నాలాలు, ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్లు నిర్మించామని ఎమ్మెల్యే తెలిపారు. బీఆర్ఎస్ ఓటు వేసేలా ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత కార్యకర్తలు, నేతలపైనే ఉందన్నారు. స్థానికుడు రాగిడి లక్ష్మారెడ్డి, గెలిపించుకునేందుకు ఇంటింటికీ తిరిగి ప్రచారాన్ని ముమ్మరం చేయాలని సూచించారు. జాతీయ పార్టీలైన, కాంగ్రెస్ బీజేపీలు స్థానికులను కాకుండా ఎక్కడి నుంచో అభ్యర్థులను తీసుకొచ్చి ఇక్కడ పోటీకి పెట్టారని, వారు ఎప్పుడూ అందుబాటులో ఉండరనే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా అల్లాపూర్ ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

యాలాల, ఏప్రిల్7: ఇఫ్తా విందులు మతసామరస్యానికి ప్రతీక అని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తండ్రి విఠల్‌రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలోని క్లాసిక్ గార్డెన్‌లో ముస్లింలకు రోహిత్‌రెడ్డి ఇఫ్తార్ విందు ఇచ్చారు. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగా జమున తహజీబ్‌కు వేదికగా తాండూరు నియోజకవర్గం నిలిచిందన్నారు. . ఈ కార్యక్రమంలో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

■ చేనేత హస్తకళా ప్రదర్శన ప్రారంభం



పరిగి,ఏప్రిల్ 7 : పరిగి పురపాలక సంఘం పరిధిలో గల కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం సాయంత్రం చేనేత హస్తకళా ప్రదర్శనను మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత హస్తకళను ప్రోత్సహించి ప్రతి ఒక్కరూ చేనేత దుస్తులను ధరించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రవీన్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్ బొంబాయి నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

17న భారత్ బంజారా ధర్మరక్షణ జాగృతి సందేశ్ సభ

పెద్దేముల్, ఏప్రిల్ 7: శ్రీరామ నవమిని పురస్కరించుకొని మండల పరిధిలోని కందనెల్లితాండ సమీపంలోని యాడీబాపుగడ్ దేవస్థాన్ ఆధ్యాత్మిక కేంద్రం ఆవరణలో ఈ నెల 17న ఉదయం 11.30 నుంచి సాయంత్రం 5.30 వరకు భారత్ బంజారా ధర్మరక్షణ జాగృతి సందేశ్ సభను జాగోబంజారా సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు యాడీ బాపుగడ్ దేవస్థాన్ ఆధ్యాత్మిక కేంద్రం వ్యవస్థాపకులు శ్రీ రామావత్ సురేందర్ నాయక్ మహరాజ్, శాంతదేవిలు తెలిపారు. ఈ మేరకు అందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం విడుదల చేశారు. కార్యక్రమంలో భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

తాండూరు రూరల్, ఏప్రిల్ 7 : చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందిన ఘటన కరణ్‌కోట పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై విఠల్‌రెడ్డి కథనం ప్రకారం.....తాండూరు మండలం, జినుగుర్తితండాకు చెందిన గంగబాయి (36) కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతుండేది. కడుపు నొప్పి బాధ భరించలేక కల్లు తాగుతూ ఉండేది. ఈ నెల 1వ తేదీన కడుపునొప్పి భరించలేక గుర్తుతెలియని పురుగుల మందు తాగింది. బంధువులు హుటాహుటిన చికిత్స నిమిత్తం తాండూరులోని దవాఖానాకు తరలించారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించడంతో హైదరాబాద్‌కు తరలించారు. హైదరాబాద్‌లోని ఓ దవాఖానాలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు

■ మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పరామర్శ

కులకచర్ల, ఏప్రిల్ 7 : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధైర్యపడొద్దని తాము అండగా ఉంటామని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కాముని పల్లి మాజీ సర్పంచ్ చీపిరి బాలయ్య ఆరోగ్య పరిస్థితిని వారి ఇంటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. బాలయ్య ఇటీవల పక్షవాతానికి గురై చికిత్స తీసుకున్నాడు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు పీరంపల్లి రాజు, మాజీ సర్పంచ్ పాల మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సున్నల తిరుపతయ్య ఉన్నారు.

■ ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

మర్పల్లి, ఏప్రిల్ 7 : మండలంలోని కొత్లాపూర్ పాఠశాలలో 2006–2007లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం అప్పటి ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.. అందరూ కలిసి అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ సంతోషంగా గడిపారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

■ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కులకచర్ల, ఏప్రిల్ 7 : చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ యువత ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ మండల అధ్యక్షుడు బందయ్య రూ. ఐదువేలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, రాజశేఖర్, అశోక్, మాసయ్య, విష్ణు, రాజు, వెంక టేశ్, శ్రీశైలం, రవి, హన్మంతు, నాని, భరత్, వెంకటేశ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

■ సజావుగా మోడల్‌స్కూల్ ప్రవేశపరీక్ష



కులకచర్ల, ఏప్రిల్ 7 : మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలోని మోడల్ స్కూల్‌లో మోడల్ స్కూల్ ప్రవేశపరీక్ష సజావుగా జరిగినట్లు ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి తెలిపారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు నిర్వహించిన ప్రవేశపరీక్షకు 311 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకోగా అందులో 284 మంది పరీక్ష రాసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసి పరీక్షను ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు.

■ ఆకట్టుకుంటున్న వీధి నాటకాలు..

కులకచర్ల, ఏప్రిల్ 7 : మండల కేంద్రంలో వారం రోజుల నుంచి శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వీధినాటకాన్ని గ్రామస్తులు వీక్షించారు. పలువురు గ్రామ పెద్దలు, యువకులు, వీధి నాటకంలో వివిధ పాత్రలు ధరించి పలువురిని ఆకట్టుకున్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

నృత్య ప్రదర్శనలిస్తున్న కళాకారులు

కొండాపూర్, ఏప్రిల్ 7: ఆహ్లాదకర వాతావరణంలో వినసొంపైన సంగీతానికి కనువిందు చేసే కళాకారుల నృత్యరీతులు, సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచాయి. వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురు నృత్యకారుల ఒడిస్సీ, మోహినీ అట్టం నృత్యాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా నిర్మల డ్యాన్స్ స్కూల్ గురువులు దేబశ్రి పట్నాయక్ శిష్య బృందం ఒడిస్సీ నృత్య ప్రదర్శనలతో అలరించారు. అనంతరం, డాక్టర్ మైథిలీ అనూప్ శిష్యులు మోహినీ అట్టం నృత్యాలతో ఆకట్టుకున్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు చూసేందుకు అధిక సంఖ్యలో సందర్శకులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణంలో సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు శిల్పారామం నిర్వాహకులు తెలిపారు.

ఉపాధి కూలీలకు వేతనం పెంపు

దోమ, ఏప్రిల్ 7:జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు కనీస వేతనాన్ని కేంద్ర ప్రభు త్వం 272 రూపాయల నుంచి 300ల వరకు పెంచిందని దోమ మండల ఎంపీడీవో మహేష్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల వ్యప్తంగా ఉన్న 13,521 మంది ఉపాధి హామీ కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జాబ్ కార్డు గల ప్రతి ఒక్కరూ పని కోరినట్లయితే పని కల్పించడం వీలవుతుందని తెలిపారు. పని ప్రదేశంలో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు తప్పని సరిగా అం దుబాటులో ఉంచాలని ఉపాధి హామీ సిబ్బం ది, ఆరోగ్య శాఖ ఆశా వర్కర్లకు ఎంపీడీవో సూచిం చారు. అధిక సంఖ్యలో కూలీలు పనికి వచ్చే విధంగా పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసి స్టెం ట్‌లు వారికి అవగహన కల్పించాలని తెలిపారు.

9 నుంచి రంగస్థల నాటక మహోత్సవాలు

బంజారాహిల్స్, ఏప్రిల్ 7: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతియేటా నిర్వహించే ఉగాది రంగస్థల నాటక మహోత్సవాలను ఏప్రిల్ 9నుంచి 13వరకు ఫిలింనగర్‌లోని రామానాయుడు కళా మండపంలో నిర్వహించనున్నామని నిర్వాహకులు పొత్తూరు వెంకట సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

దాహార్తి తీర్చే చలివేంద్రాలు

■ పలు సర్కిళ్లల్లో ప్రారంభం
■ ఏర్పాటుకు ముందుకొస్తున్న దాతలు

చలివేంద్రం ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ప్రేమ్‌గౌడ్

బండ్లగూడ, ఏప్రిల్ 7: పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని బీఆర్ఎస్ నాయకుడు ప్రేమ్‌గౌడ్ పేర్కొన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వార్డు కార్యాలయం వద్ద ప్రశాంత్‌నగర్ కాలనీవాసులు విజయ్‌పద్మనాభన్ స్నేహితులతో కలిసి అదివారం చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రేమ్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎండలు తీవ్రం అవుతున్న తరుణంలో దప్పికతో ఉన్న ప్రజల కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో బీజేఎంసీ ఆల్ కాలనీస్ ఫేడరేషన్ సభ్యులు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

హైదర్‌గూడ చౌరస్తాలో...

అత్తాపూర్: పెరుగుతున్న ఎండల తీవ్రతతో ప్రజలు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అత్తాపూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వనం శ్రీరామ్‌రెడ్డి అన్నారు. హైదర్‌గూడ పీవీ ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నంబర్ 143 వద్ద హుడా పార్కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శ్రీరామ్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజా సేవలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. జగ్గుభాయ్, కన్నాబాబు, ప్రజాపతి, సంజు మాస్టర్, అంబదాస్, జైహింద్‌రెడ్డి, ఫన్నాలాల్, సంతోష్, శంకర్ తదితరులున్నారు.

హైదర్‌గూడ చౌరస్తాలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న అత్తాపూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు

మణికొండలో మజ్జిగ కేంద్రం...

మణికొండ: ప్రజల దాహార్తిని తీర్చేందుకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మణికొండ మున్సిపల్ చైర్మన్ కె.నరేందర్ అన్నారు. ఆదివారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మర్రిచెట్టు సర్కిల్‌లో లక్ష్యా ఫుడ్‌వేస్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి హాజరై మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సి.బీరప్ప, ఎం.రాఘవరెడ్డి, కె.సుధాకర్‌రెడ్డి, బి.రవికాంత్‌రెడ్డి, రాజేశ్, మధు, శివరాంరెడ్డి, కౌన్సిలర్ పురుషోత్తం, ముత్యాలు, కిరణ్ కుమార్‌గౌడ్, మహేశ్‌రెడ్డి, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిచెట్టు సర్కిల్‌లో ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్

పంచాంగం ఆవిష్కరణ

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7 గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన శ్రీక్రోధి నామ సంవత్సర పంచాంగాలను ఆదివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గోగుల పాటి కృష్ణమోహన్, సలహాదారులు సర్వేపల్లి రమేశ్ కుమార్, ప్రధాన కార్యదర్శి నిట్టల వెంకటవీర సుబ్రహ్మణ్యస్వామి, ఉపాధ్యక్షులు శ్రీరామశర్మ చక్రధారి, సంయుక్త కార్యదర్శులు పురుహితులు పాల్గొన్నారు

PUBLIC NOTICE
TO WHOM SO EVER IT MAY CONCERN,
My client Peddapuram Narendar, S/o Sudhakar, R/o Ch. Konapur (V), is absolute owner and possessor of the residential house constructed upon Plot No. 101 in Sy. No. 332 admeasuring 100 Sq. yards situated at Singapoor (V), Shankarpally (M), Ranga reddy (D) having purchased under Registered Sale Deed vide No. 1117 of 2021 dated 08-02-2021 from Uppari Chandraiah through his GPA holder. At the time of registration, his vendor handed over all original link documents i.e Registered Sale Deeds including sale deed No. 990 of 2004 dated 13-02-2004 being executed by the then owner Changal Balakrishna Reddy in favour of Dorepally Parvathamma. Unfortunately My client lost above said original Registered Sale Deed vide No. 990 of 2004 dated 13-02-2004 about 40 days ago while he was travelling on a motor cycle from CH. Konapur to Shankarpally. My client has searched all these days but couldn't find out. Hence my client is here by requesting GENERAL PUBLIC to return his sale deed document if anyone finds it and person who finds and returns will be felicitated with prize money of Rs. 10,000/-.
Sd/- P. SAMARA SIMHA REDDY, Advocate
Sanga Reddy.
Cell; 9912382345